

ఉభయ వేదాంత ప్రవర్తకులు
ప్రవచన శిరోమణి
శ్రీమాన్ శ్రీభాష్యం అప్పలాచార్యస్వామి
మరియు వారి సతీమణి
శ్రీమతి తిరువెంగళమ్మగారు

హనుమాన్ చాలీసా మహా మంత్రరాజము



'పవన తనయ సంకట హరణ
మంగళ మూరతి రూప్
రామ లఖన సీతా సహిత
హృదయ బసహు సురభూప్'

కొమ్మూరు ఉమాప్రసాద్ భాగవతార్

లక్షప్రతుల హనుమాన్ చాలీసా వితరణ యజ్ఞము


ఎన్నో ప్రయాసలకు లోనయి 'ఆంజనేయస్వామి'ని దర్శించి ఆయన అనుగ్రహముతో **'సీతారాముల'** దర్శనభాగ్యం పొందిన తులసీ దాసు ముందుగా వ్రాసినది ఈ హనుమాన్ చాలీసా. బీజాక్షరములతో కూడినదై 'సుందరకాండ'తో సమానమైనదిగా పేర్కొనబడిన ఈ హనుమాన్ చాలీసా పఠించిన కొలది **'మహా మంత్రరాజము'**గా మారి **'శ్రీరామరక్ష'**ను కలిగిస్తుంది. 1978 నుండి 1998 నాటికి లక్షసార్లకు పైగా 'హనుమాన్ చాలీసా' పఠించిన ఈ సాధకునికి **'లక్షప్రతుల హనుమాన్ చాలీసా ప్రతుల వితరణ యజ్ఞము"** సంకల్పముయిచ్చినది గురుదేవులు ఆంజనేయస్వామియే. ఆ సంకల్పమునకు ఉభయవేదాంత ప్రవర్తకులు, శ్రీరామాయణ ప్రవచన శిరోమణి, అపర శ్రీరామ అవతారులు అయిన **'శ్రీమాన్ శ్రీభాష్యం అప్పలాచార్యస్వామి'** తేది 7-1-1999న మంగళాశాసనము చేశారు. 11 ముద్రణలతో 52వేల ప్రతుల వితరణము జరిగి యిప్పుడు 10 వేలతో 12వ ముద్రణ చేపట్టడము జరిగింది. (500ప్రతుల వెల రూ॥1000/-లు) 500 ఆపైన పుస్తకములు కోరిన వారి ఆప్తుల, దివంగతుల ఫోటోలతోపాటు వారి వివరములు చివరిఅట్ట లోపలి భాగములో ముద్రింపబడి ఆ రుసుముగా 10వ వంతు పుస్తకములు మినహాయించి తక్కినవి వారికి అందజేయబడును. (రవాణా చార్జీలు అదనము).

ఈ హనుమాన్ చాలీసా పుస్తకములు మీరు మీ చేతులతో మీకు కావలసిన వారికి పంచి యివ్వడమన్నది ఒక సుకృతము. మీ వద్ద యీ పుస్తకమును తీసుకున్నవారు పఠించిన కొద్దీ మీ పరధనం పెరుగుతూనే ఉంటుంది. అశాంతి తొలగి ఆత్మ విశ్వాసము పెరుగుతూనే ఉంటుంది.

తేది: 02-04-2003
ఉగాది

ఇట్లు
కొమ్మూరు ఉమాప్రసాద్ భాగవతార్

హనుమాన్ చాలీసా
మహా మంత్ర రాజము



శ్లో॥ హనుమన్నితి మే స్నానం! హనుమన్నితి మే ధ్యానం!
హనుమన్నితి మే పానం! హనుమత్కీర్తనం సదా!!

భావము : హనుమ నామమే నా స్నానం, హనుమ నామమే నా ధ్యానం
హనుమ నామమే నా పానం, హనుమ నామమే నా జీవితం

- కొమ్మూరు ఉమాప్రసాద్ భాగవతార్

Phone : 0891 - 2559624,
Cell : 98484 62805,
E-mail : kumaprasad_artistap@rediffmail.com

రాధికా ప్రచురణలు, విశాఖపట్నం - 530 016

Sunday 24/8/2003

మొదటి ముద్రణ	:	1987	ప్రతులు	2000
రెండవ ముద్రణ	:	1989	ప్రతులు	2000
మూడవ ముద్రణ	:	1992	ప్రతులు	2000
నాల్గవ ముద్రణ	:	1993	ప్రతులు	1000
అయిదవ ముద్రణ	:	1994	ప్రతులు	1000
ఆరవ ముద్రణ	:	1995	ప్రతులు	1000
ఏడవ ముద్రణ	:	1996	ప్రతులు	1000
ఎనిమిదవ ముద్రణ	:	1999	ప్రతులు	12,000
తొమ్మిదవ ముద్రణ	:	2000	ప్రతులు	10,000
పదవ ముద్రణ	:	2001	ప్రతులు	10,000
పదకొండవ ముద్రణ	:	2002	ప్రతులు	10,000
ప్రస్తుత ముద్రణ	:	2003	ప్రతులు	10,000

సీతారామ లక్ష్మణులతో కూడిన వర్ణచిత్రం ముఖచిత్రం : **శేఖర్**
ఓంకారములో స్వామి రేఖా చిత్రం : **తారాకృష్ణ**
అంజనాదేవి, కేసరిలతో బాల ఆంజనేయస్వామి రేఖాచిత్రం : **సిత్ర కళానికేతన్**

పుస్తకములు దొరుకు స్థలము :
శ్రీమతి కనకలత
W/o. శ్రీ కొమ్మూరు ఉమాప్రసాద్ భాగవతార్
డోర్ నెం. 49-27-42, F/5 సాయి విఘ్నేశ్వర అపార్ట్‌మెంట్స్,
మధురానగర్, విశాఖపట్నం - 530 016
ఫోన్ : 0891-2559624, సెల్ : 98484-62805
E-mail : kumaprasad_artistap@rediffmail.com

వెల : రెండు రూపాయలు.

రామకృష్ణ ప్రింటర్స్, మధురానగర్, విశాఖపట్నం - 530 016
ఫోన్స్ : 2798072, 2740222

మంగళా శాసనము

తులసీదాసు గోస్వామి మహాభక్తులు!
వారు హనుమాత్సాక్షాత్కారమును పొందిన ధన్యులు!

వారు లౌకికమైన జీవితము నుండి ఆధ్యాత్మిక జీవితములోనికి మారి భక్తి తత్పరులై 'శ్రీరామ - హనుమ' దర్శనం పొంది వారి అనుగ్రహము చేత తమ నుండి ప్రసరించిన దివ్యవాణిచే రామాయణమును గానం చేశారు. అదే తులసీ రామాయణము. గానం అంటే సంగీతముతో ఉండాలనే అనుకుంటారు. అది సరి కాదు. వారి ప్రయత్నమక్కరలేకుండా 'రామచంద్ర ప్రభువు', 'హనుమ' వారిచే పలికించినది తులసి రామాయణము.

ఉత్తర దేశంలో తులసీదాసు గారి చేత 'అవధి' భాషలో రచింపబడిన తులసీ రామాయణమే రామాయణముగా ప్రసిద్ధినందినది. అది వారికి పవిత్ర గ్రంధము. అందులోనిదే **'హనుమాన్ చాలీసా'.**

వాల్మీకి రామాయణములో సుందరకాండ ఎంత శక్తివంతమైన మంత్రముగా భావింపబడుతున్నదో, హనుమాన్ చాలీసా అంతే దివ్య మంత్రముగా ఆదరింపబడుతున్నది. దానిని రోజూ 11 సార్లు ఆవృత్తి చేసిన వారికి సర్వారిష్టాలు తొలగి సర్వ శ్రేయములు సమకూరుతాయి. అది ఒక మంత్రరాజము. దానిని నలుబది రోజులు నిత్యము 11 సార్లు దీక్షతో పఠించిన వారికి ఏ కోరికయైనను నెరవేరుతుంది. సర్వ సంపదలూ లభిస్తాయి. అది ప్రామాణికమైన, పవిత్రమైన దివ్యవాణిగా ప్రకాశిస్తోంది. చదివిన వారికి 'ఫలం'

కరతలామలకం. 40 రోజులు పారాయణ చేసి ఫలం సిద్ధించని వారు లేరు!

నేడు హనుమాన్‌చాలీసాను, సుందరకాండను లోకంలో విస్తారంగా, నిస్వార్థంగా, భక్తి భావముతో తన్మయతతో కీర్తిస్తున్నారు శ్రీ కొమ్మూరు ఉమాప్రసాద్ గారు. వారు లౌకిక జీవనంలో ఉండగా 'హనుమ' వారినావేశించి వారిచే తమ సేవ చేయించుకుంటున్నాడు. వారికొక ప్రయోజనాపేక్షలేదు. సుందరకాండ గానము, శ్రీరామకోటి లిఖితము, చాలీసా ప్రచారమే వారి జీవిత లక్ష్యం! కీర్తికోసం ధనంకోసం ఆశపడి చేసే స్వభావం కాదు వారిది. వారిప్పుడు ఒక 'లక్ష హనుమాన్ చాలీసా' పుస్తకములు ముద్రింపించి భక్తులచే పఠింపజేసి వారికియ్యవలెనని సంకల్పించిరి.

హనుమ ప్రేరణము వ్యర్థము కాదు. జరిగి తీరుతుంది. ఇందులో భాగస్వామ్యము లభించుట కొందరికి మాత్రమే సాధ్యము. అందరూ యిందులో పాల్గొని తరించవలెనని ఆకాక్షించుచున్నాము.

ప్రారంభించేదాకా మన ప్రయత్నం. కానీ తరువాత అది ఎక్కడ ఆగుతుందో, ఎప్పుడు ఆగుతుందో తెలియదు. అఖండంగా సాగుతుంది. హనుమయే అనుగ్రహించిన నాడు అడ్డేమిటి? తప్పక చేయిస్తాడు. సందేహము లేదు.

వారు ధన్యతనంది ఎందరినో ధన్యులను చేసే భాగ్యం వారికి లభింపచేయాలని శ్రీ సీతారామచంద్ర ప్రభువును, హనుమను, శ్రీ తులసీదాసు గోసాయి వారినీ ప్రార్థిస్తున్నాను.

ఇట్లు
శ్రీమాన్ శ్రీ భాష్యం అప్పలాచార్య స్వామి

తే. 7-1-99 దీ. (లక్ష్మివారం.)

విజ్ఞప్తి

మాతృదేవో భవ! పితృదేవో భవ!! ఆచార్యదేవో భవ!!!
జై మారుతీ! జైజై మారుతీ!!
స్వామి రక్ష ! శ్రీరామ రక్ష !!
శ్రీరామ రక్ష! సర్వ జగద్రక్ష !!

1978 సం॥ జూలై నెలలో 'ఆంజనేయస్వామి' ఈ సాధకుని ఆధ్యాత్మిక మార్గములోనికి మరల్చి **సుందరదాసు ఎమ్.ఎస్. రామారావు** గారి తెలుగు హనుమాన్‌చాలీసాతో సంకీర్తన యజ్ఞమును ప్రారంభింపజేసారు. తే 11-09-1978 దిన విశాఖలోనే **సుందరదాసు ఎమ్.ఎస్. రామారావు**గారి చేత ఈ సాధకునికి 'ఆశీర్వచనములతో' అని వ్రాయించి సంతకం పెట్టించి, 'ప్రచారం చేయు నాయనా!' అనిపించి **'సుందరకాండ'** పుస్తకమును యిప్పించారు. ఆ ప్రభావంతో దైవజ్ఞులయిన **శ్రీమాన్ శ్రీభాష్యం అప్పలాచార్య స్వామి** వారి మంగళాశాసనములతో తే 31-03-95 దిన మొదటి సుందరకాండ యక్షగానము ప్రారంభమై తే15-03-2003 ది నాటికి యక్షగానములు 400 జరిగినవి. తెలుగు హనుమాన్ చాలీసాతో 1978 సం॥లో మొదలైన సంకీర్తన యజ్ఞములు 300లకు పైగా భక్తిగీతములతో నేటికి 7500పైగా జరిగినవి. విశాఖ పోర్టు ట్రస్టు శ్రీ రామాలయం శ్రీరాంజీ మహాష్టారి ద్వారా **'తులసిదాసు హనుమాన్ చాలీసా'** లభించి నేటికి నిత్యపఠనముతో లక్షకుపైగా జరిగినవి. 108 పర్యాయములు వాద్య సహకారములతో నిర్విరామముగా చేయుటకు 5 గంటలు పట్టును. అటువంటివి 212 జరిగినవి. **40 పర్యాయములు 127**

పర్యాయములు (నక్షత్ర హనుమాన్ చాలీసా పారాయణములు), 11 పర్యాయములు లెక్కకు లేనన్ని పర్యాయములు జరిగినవి.

స్వామి దయతో 1986 జనవరిలో సామూహిక శ్రీరామకోటి లిఖిత యజ్ఞము ప్రారంభింపబడి 3 నెలల్లోనే మొదటి కోటి శ్రీరామ నామముల సేకరణ పూర్తి అయినది. దైవస్వరూపులైన **శ్రీమాన్ శ్రీభాష్యం అప్పలాచార్య స్వామి** వారు ఆ వేడుకను స్వయంగా జరిపించి మంగళాశాసనములు చేశారు. నేటికి **13 కోట్లకుపైగా శ్రీరామనామములు** సేకరించగలిగి 1987లో కొత్త వెంకోజీపాలెం జ్ఞానానంద ఆశ్రమమునందు 5 కోట్ల శ్రీరామ నామములతో 15 అడుగుల శ్రీరామకోటి స్థూపము, 1990లో న్యూకోలనీ శ్రీరామాలయమునందు 1 కోటి శ్రీరామనామములు అర్పణము, 1998 బర్మాక్యాంపు శ్రీరామాలయంము నందు 1 కోటి శ్రీరామనామములు నిక్షిప్తము, 2000లో అల్లిపురం వేంకటేశ్వర మెట్టయందు హరే రామమందిరమందు 4 1/2 కోట్ల శ్రీ రామనామములు నిక్షిప్తము, 2001లో పెందుర్తివద్ద రాంపురం సాధు ఆశ్రమమందు 25 అడుగుల ఆంజనేయ స్వామి విగ్రహం హృదయ స్థానములో 1 కోటి శ్రీరామ నామములు నిక్షిప్తము చేయబడినవి.

త్వరలోనే '**స్వామి**' దయతో మరొక శ్రీరామకోటి నామములు (13 1/2 కోట్లు) పూర్తికాబోతున్నవి. అవి ఎక్కడ, ఏవిధంగా సద్వినియోగము జరుగనున్నవో ఆ పరమేశ్వరునికే ఎరుక.

కర్మభూమి అయిన మన భారతావనిలో గల పలు పుణ్యక్షేత్రాలలో హరిద్వార్, ఋషీకేశ్, గంగోత్రి, యమునోత్రి, కేదార్, బదరీ, మధురా, బృందావన్, షిరిడీ, త్రయంబకం, నాసిక్, బొంబాయిలో విశ్వశాంతి మిషను, మధుర, రామేశ్వరం, శ్రీరంగపట్నం, కన్యాకుమారిలలోను, మన రాష్ట్రంలో తిరుమల

తిరుపతి సదస్సులలో, బెజవాడ కనకదుర్గమ్మ, అన్నవరం సత్యన్నారాయణ స్వామి, సింహాచలం మొదలైన అనేక పుణ్యక్షేత్రాలు దర్శించి సంకీర్తన చేసే భాగ్యాన్ని ఈ సాధకుడు పొందగలిగాడు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము సాంస్కృతిక, సంచార శాఖవారు ఈ సాధకుని '**యక్షగాన**' కళాకారుడిగా, A.VIS. 104668 నెంబరుతో గుర్తించి E-mail:kumaprasad_artistap@rediffimail.comను ప్రారంభించిరి. వేలాది సత్కారములు వందలాది సన్మానములు పలు బిరుదులు భక్తులచే ప్రసాదించబడినవి.

శ్లో॥ భగవతో బలేన । భగవతో వీర్యేణ ।
భగవతస్తే జసా । భగవతః కర్మ కరిష్యామి ॥

భావము : భగవంతుని యొక్క బల, వీర్య, తేజస్సుల సహాయంతో భగవంతుని కర్మ చేయుచున్నాను. ఆ ప్రకారముగా వాద్య సహకారములతో, సర్వసమర్పణములతో, ఆరాధనతో, తన్మయత్వంతో, భక్తుల హృదయాలలో స్పందన కలిగే రీతిలో గురుదేవులు ఆంజనేయస్వామి దయతో, తల్లీతండ్రీ సర్వస్వం అయిన శ్రీ సీతారాముల కరుణతో యక్షగానాలు నిర్వహించగలుగుచున్న ఈ సాధకునికి మీ గృహములలోను, ఆధ్యాత్మిక కేంద్రములలోను, మందిరములలోను, ఆలయములలోను అవకాశము కల్పించి భక్తుల సత్సంగము ఏర్పాటు చేసి మీ పరధనాన్ని పెంచుకోవలసిందిగా కోరుతూ...

- కొమ్మూరు ఉమాప్రసాద్ భాగవతార్

'నాదోపాసకులు', 'శ్రీసీతారాముల ఆరాధకులు', 'అసాధ్య సాధక సాధనపరులు', 'శ్రీ హనుమాన్ చాలీసా పారాయణ ప్రవీణ', 'శ్రీ మారుతీ పదభక్త', 'శ్రీమారుతీ యక్షగాన ప్రవీణ', 'గాన సరస్వతీ పుత్ర', 'గానరత్న', 'గాన గంధర్వ', 'సుందరకాండ కథాగాన శిరోమణి'.



తల్లితండ్రులతో ఆంజనేయ స్వామి


శ్లో॥ యత్రాస్తి భోగో నహి తత్ర మోక్షః ।
యత్రాస్తి మోక్షో నహి తత్ర భోగః ।
శ్రీమారుతే స్సేవన తత్పరాణాం ।
భోగశ్చ మోక్షశ్చ కరస్థ ఏవ ॥ (పరాశర సంహిత)

భావము : ఎప్పుట భోగముండునో అప్పుట మోక్షముండదు. ఎప్పుట మోక్షమున్నదో అప్పుట భోగముండదు. కాని ఆంజనేయసేవా తత్పరులకు భోగము, మోక్షము రెండును సిద్ధిస్తాయి.

మానసికముగా, భౌతికముగా సిద్ధపడుట

(భక్తులు తమ తమ జీవన విధానాన్ని బట్టి పూజగాని, పారాయణగాని చేసే సమయాన్ని స్వయంగా నిర్ణయించుకొని తన నియమాన్ని తను అనుష్ఠించిన నలభైదినములనుండి తను చేసే భగవంతుని కార్యమునకు సంబంధించిన "అధిష్ఠాన దేవతలు" ఆ భగవంతుని కార్యము మొదలయే కొద్ది క్షణాలకు ముందు అక్కడకు వేంచేస్తారని గ్రహించాలి.

పూజగాని పారాయణగాని చేసే సమయాన్ని పూర్తిగా భగవంతునికి అంకితమివ్వాలి. ఆ సమయంలో యితర కార్యాలకు గాని, భావనలకు గాని వీలులేకుండా ఏమాత్రం కల్తీ లేకుండా నిజాయితీగా వుండి భగవంతుని ప్రసన్నుని చేసుకునే నమ్రతతో, వినయముతో, ఆరాధనతో, ప్రశాంతమైన మనస్సుతో కూర్చోవాలి.)



(త్రిమూర్త్యాత్మకమగు భగవంతుని ధ్యానించుచు యీ క్రింది మంత్రమును ఉచ్చరించవలెను.)

హరిః ఓం హరిః ఓం హరిః ఓం

(పరిమళ భరితమైన అగరుబత్తీని వెలిగించి తన చుట్టూ, దేవతామూర్తుల చిత్రముల చుట్టూ చూపించి ఈశాన్యములో నుంచవలెను. దీపం వెలిగించి వత్తిని తూర్పు ముఖముగా గాని ఉత్తరముఖముగా గాని ఉంచి నమస్కారం చేయవలెను.)

సకల శుద్ధి ప్రక్రియ

(అపవిత్రముగ నుండినను పవిత్రముగ నుండినను ఏ అవస్థయందుండినను ఎవ్వరు పుండరీకాక్షుడగు భగవంతుని ధ్యానము చేతురోవారు వెలుపలను లోపలను పరిశుద్ధులగుదురు - అనే భావం కలిగిన యీ క్రింది మంత్రమును భక్తులు ఉచ్చరించి తాము, తమ పరిసర ప్రాంగణము శుద్ధి అయినట్లు దృఢముగ సంకల్పించవలెను.)

అపవిత్రః పవిత్రోవా సర్వావస్థాం గతోపివా !
యః స్మరేత్ పుండరీకాక్షం స బాహ్యాభ్యంతరశ్శుచిః!

★ ★ ★

("దేవతలు వచ్చుటకును, రాక్షసులు వెళ్ళి పోవుటకును దేవతలు రావలెనని పిలుచుటకు గుర్తుగ నేను ఘంట వాయిస్తున్నాను" అనే భావం కలిగిన యీ క్రింది మంత్రమును ఉచ్చరించుచు ఘంట వాయించవలెను.)

ఓం ఆగమార్థం తు దేవానాం గమనార్థంతు రక్షసాం!
కుర్వే ఘంటారవం తత్ర దేవతాహ్వాన లాంఛనం!!

★ ★ ★

(ఇంద్రాది దేవతల సహాయమున బాహ్యాభ్యంతర శుద్ధిని కోరుచూ యీ క్రింది మంత్రములను పలుక వలెను.)

ఓం యేన దేవాః పవిత్రేణ! ఆత్మానం పునతే సదా!
తేన సహస్రధారేణ! పావమాన్యః పునంస్తుమా!!

★ ★ ★

("ఓ జలములారా! మీరు ఆనందమునకు పుట్టినిల్లు. మీరు మమ్ములను బలవంతులుగ జేయుదురు గాక. మరియు గొప్ప సంతోషకరములయిన దర్శనములను మాకు కలుగజేతురు గాక! " - అనే సంకల్పములో జలమును తాకి నమస్కరించి క్రింది మంత్రోచ్చాటన చేయవలెను.)

ఓం ఆపో హి ష్ఠా మయోభువ స్తా న ఊర్జే దధాతన, మహేరణాయ చక్షసే!

(భూలోకం, భువర్లోకం, సువర్లోకం, మహర్లోకం, జనలోకం, తపోలోకం, సత్యలోకం అనబడు సప్తలోకములును ప్రణవస్వరూపుడగు భగవంతుని ఉపాధులు.) (ఎవ్వది మా బుద్ధులను ప్రేరేపించునో అట్టి సూర్యభగవానుని దివ్యతేజస్సుని ధ్యానించుచున్నాను.) (ఓం కారమే అపస్తత్త్వము, తేజస్తత్త్వము, పృథ్వీ తత్త్వము, అమృతత్వము, బ్రహ్మము, భూర్భువస్సువర్లోకములు గూడ ఓం కారమే!)

ఓం భూః! ఓం భువః! ఓగ్ం సువః!
ఓం మహః! ఓం జనః! ఓం తపః! ఓగ్ం సత్యం!
ఓం తత్సవితుర్వరేణ్యం భర్గో దేవస్య ధీమహి!
ధియో యో నః ప్రచోదయాత్!
ఓమాపో జ్యోతీ రసోమృతం బ్రహ్మ భూర్భువస్సువరోం!!

సనాతన సాంప్రదాయ స్మరణములు

హరి ఓః హరి ఓః హరి ఓః

★ ★ ★

మాతృదేవో భవ! పితృ దేవో భవ! ఆచార్య దేవో భవ!

★ ★ ★

సత్యం - మాతా, పితా-జ్ఞానం, ధర్మో-భ్రాతా, దయా-సఖా!
శాంతిః- పత్నీ, క్షమా-పుత్రా - షడేతే మమ బాంధవా!

తాత్పర్యం : నాకు సత్యమే-తల్లి, జ్ఞానమే-తండ్రి, ధర్మమే-సోదరుడు, దయయే-స్నేహితుడు, శాంతియే- ఇల్లాలు, క్షమయే-పుత్రుడు. ఈ ఆరుగురే నాకు బంధువులు.

★ ★ ★

సప్తార్ణవా : సప్తకులా చలాశ్చ! సప్తర్షయో ద్వీప వనానిసప్త!
భూమ్యాది కృత్వా భువనాని సప్త! కుర్వంతు సర్వే మమ సుప్రభాతం!!

తాత్పర్యము: సప్త సముద్రములు, సప్త కుల పర్వతములు, సప్తమహర్షులు, సప్త ద్వీపములు, భూమి మొదలగు సప్త లోకములు నాకు యీ రోజున శుభము చేయుదురుగాక!

ప్రహ్లాద నారద పరాశర పుండరీక
వ్యాసాంబరీష శుక శౌనక భీష్మదాల్భ్యాన్
రుక్మాంగదార్జున వశిష్ఠ విభీషణాదీన్
పుణ్యానిమాన్ పరమ భాగవతాన్ స్మరామి.

తాత్పర్యము : ప్రహ్లాదుడు, నారదుడు, పరాశరుడు, పుండరీకుడు, వ్యాసుడు, అంబరీషుడు, శుకుడు, శౌనకుడు, భీష్ముడు, దాల్భ్యుడు, రుక్మాంగదుడు, అర్జునుడు, వశిష్ఠుడు, విభీషణుడు మొదలగు భాగవతులైన పుణ్యపురుషులందరు నాకు శుభము కలుగజేయుదురు గాక!

★ ★ ★

అశ్వత్థామ బలిర్వ్యాసో హనుమాంశ్చ విభీషణః!
కృపః పరశురామశ్చ సప్తై తే చిరంజీవినః!
సప్తైతాన్ సంస్మరేన్నిత్యం మార్కండేయ మథాష్టమమ్!
జీవేద్వర్షశతం సాగ్రమపమృత్యు వివర్జితః!

తాత్పర్యం : అశ్వత్థామ, బలి చక్రవర్తి, వేదవ్యాసుడు, హనుమంతుడు, విభీషణుడు, కృపాచార్యుడు, పరశురాముడు, మార్కండేయుడు, వీరు ఎనిమిదిమంది చిరంజీవులు. వీరిని ప్రతి నిత్యం స్మరించువారికి అపమృత్యుభయము తొలగి ఆయురారోగ్యములు బాగుండును.

★ ★ ★

హరిహరం హరిశ్చంద్రం హనుమంతం హలాయుధం!
ఏతాన్ సంస్మరతః ప్రాతః హానిస్తస్య న విద్యతే!!

తాత్పర్యము : విష్ణుమూర్తిని, శంకరుని, హరిశ్చంద్రుని, హనుమంతుని, బలరాముని ప్రతినిత్యము ప్రాతః కాలమున స్మరించుచుండిన యితరుల వలన మనకు కీడు కలుగదు.

★ ★ ★

సోమనాథం, వైద్యనాథం, ధన్వంతరి మథాశ్వినౌ!
ఏతాన్ సంస్మరతః ప్రాతః వ్యాధి స్తస్య న విద్యతే!

తాత్పర్యం : ప్రతి నిత్యము ప్రాతః కాలమున సోమనాథుని, వైద్యనాథుని, ధన్వంతరిని, అశ్వనీ దేవతలను స్మరించుచుండిన దీర్ఘ రోగములు నివారణ అగును.

★ ★ ★

అహల్యా ద్రౌపది సీతా తారా మండోదరీ తథా!
పంచకన్యాస్మరే నిత్యం! మహా పాతక నాశనమ్!!

తాత్పర్యం : అహల్య, ద్రౌపది, సీతా, తారా, మండోదరీ అనబడు పంచకన్యలను నిత్యం స్మరించిన మహాపాతకములు కూడ నశించును.

★ ★ ★

ఓం త్రయంబకం యజామహే సుగంధిం పుష్టివర్ధనం!
ఉర్వారుకమివ బంధనాత్ మృత్యోర్ముక్షీయ మామృతాత్!!

తాత్పర్యము : దోసకాయను తొడిమనుండి సులువుగ త్రుంచి వేసినటుల మృత్యుబంధమునుండి మమ్ముద్ధరించి అమరత్వ మొసంగుటకు, సర్వజీవులకు పోషణకర్తయు దివ్యపరిమళము గల దేహము గలవాడును అగు ముక్కంటిని ఆరాధించెదను.

సకల దేవతా ధ్యానము

శ్లో॥ ధ్యానమూలం గురోర్మూర్తి! పూజామూలం గురోర్పదం!
మంత్రమూలం గురోర్వాక్యం! మోక్షమూలం గురోర్కృప!!

శ్లో॥ శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజం!
ప్రసన్నవదనం ధ్యాయేత్ సర్వవిఘ్నోప శాంతయే!!

శ్లో॥ ఆదిత్యాయచ సోమాయ మంగళాయ బుధాయచ
గురు శుక్ర శనిభ్యశ్చ రాహవే కేతవే నమః!

శ్లో॥ సరస్వతీ నమస్తుభ్యం, వరదే కామరూపిణి!
విద్యారంభం కరిష్యామి సిద్ధిర్భవతు మే సదా!!

శ్లో॥ సిద్ధి బుద్ధి ప్రదే దేవీ - భక్తి ముక్తి ప్రదాయిని!
మంత్రమూర్తే సదా దేవి - మహాలక్ష్మీర్నమోస్తుతే!!

శ్లో॥ సర్వమంగళ మాంగళ్యే - శివే సర్వార్థ సాధికే!
శరణ్యే త్రయంబకే దేవీ - నారాయణీ నమోస్తుతే!!

శ్లో॥ రుద్రం పశుపతిం స్థాణుం నీలకంఠముమాపతిం!
నమామి శిరసా దేవం కిన్నోమృతుః కరిష్యతి!!

శ్లో॥ మత్స్యః కూర్మో వరాహశ్చ నారసింహశ్చ వామనః!
రామో రామశ్చ కృష్ణశ్చ బుద్ధః కలికిరేవచ!!

శ్లో॥ అదౌరామ తపోవనాది గమనం హత్వామృగం కాంచనం!
వైదేహీ హరణం జటాయు మరణం సుగ్రీవ సంభాషణమ్!!
వాలీ నిగ్రహణం సముద్రతరణం లంకాపురీ దాహనం!
పశ్చాద్రావణ కుంభకర్ణహననం త్వేతద్ధి రామాయణమ్‌ః!!

శ్లో॥ అదౌ దేవకీదేవి గర్భజననం గోపీ గృహే వర్ధనం!
మాయాపూతన జీవితాపహరణం గోవర్ధనోద్ధారణమ్!!
కంసచ్ఛేదన కౌరవాది హననం కుంతీ సుతా పాలనం!
హ్యేతద్భాగవతం పురాణకథితం శ్రీ కృష్ణ లీలామృతమ్!!

శ్లో॥ వినా వేంకటేశం ననాథో ననాథః!
సదా వేంకటేశం స్మరామి స్మరామి!
హరే వేంకటేశ ప్రసీద ప్రసీద!
ప్రియం వేంకటేశ ప్రయచ్ఛ ప్రయచ్ఛ!!

శ్లో॥ నీ పాదకమల సేవయు
నీ పాదార్చకులతోడి నెయ్యము!
నితాంతాపార భూతదయయును
తాపసమందార! మాకు దయసేయుగదే!!

శ్లో॥ ఆపదామపహర్తారం!
దాతారం సర్వసంపదాం!
లోకాభిరామం శ్రీరామం!
భూయో భూయో నమామ్యహం!!

శ్లో॥ మనోజవం మారుత తుల్యవేగం!
జితేంద్రియం బుద్ధి మతాం వరిష్ఠం!
వాతాత్మజం వానర యూథముఖ్యం!
శ్రీరామ దూతం శిరసా నమామి. !!

తారక మంత్రము

రాం రామాయ నమః

(కనీసం 24 పర్యాయములు)

ప్రార్థన

అతులితబలధామం స్వర్ణ శైలాభదేహం
దనుజ వన కృశానం జ్ఞానినామగ్రగణ్యమ్
సకలగుణనిధానం వానరాణామధీశం
రఘుపతి ప్రియభక్తం వాతజాతం నమామి

గోష్పదీకృతవారాశిం
మశకీకృత రాక్షసమ్
రామాయణ మహామాలా రత్నం
వందే అనిలాత్మజమ్

యత్ర యత్ర రఘునాథకీర్తనం
తత్ర తత్ర కృత మస్తకాంజలిమ్
బాష్పవారి పరిపూర్ణలోచనం
మారుతిం నమత రాక్షసాంతకమ్

శ్రీ గురు చరణ సరోజ రజ
నిజ మన ముకుర సుధారీ,
వరణౌ రఘువర విమలయశ
జో దాయక ఫల చారి.

బుద్ధిహీన తను జానికై
సుమిరౌ పవన కుమార్.
బల బుద్ధి విద్యా దేహు మొహి
హరహు కలేశ వికార్.

అనమానమైన బలము కలవాడా, బంగారువర్ణముతో మెరిసిపోయే దేహము కలవాడా, అశోకవనమును నాశనము చేసినవాడా, జ్ఞానులలో అగ్రగణ్యుడిగా పేర్కొనబడినవాడా, సర్వగుణములకు నిధి వంటి వాడా, వానర శ్రేష్ఠులలో అగ్రగణ్యుడా, శ్రీరామ చంద్రునికి అత్యంత ప్రియమైన భక్తుడా, వాయుపుత్రుడా ! నీకు నమస్కారము.

సాగరమును ఆవుదెక్కలా భావించి దాటిన వాడా, రాక్షసులను దోమలలాగ నలిపినవాడా, రామాయణమనెడి మహామాలలో రత్నము వంటి వాడా! వాయుపుత్రుడా! నీకు నమస్కారము.

ఎచ్చటెచ్చట రఘునాథుడు కీర్తింపబడుతాడో అచ్చటచ్చట నీళ్ళు నిండిన కళ్ళతో శిరస్సు వంచి నమస్కారము చేస్తూ ఉంటావు. రాక్షసుల అంతు చూసే వాయుపుత్రా! నీకు నమస్కారము.

శ్రీ గురుదేవులు ఆంజనేయస్వామి చరణ ధూళిచే నా హృదయ దర్పణము శుభ్రపరచి, చతుర్విధ పురుషార్థంబుల నిచ్చు శ్రీరామ చంద్రుని కీర్తిని గానము చేతును.

నాబుద్ధి హీనతను తెలిసినవాడనై ఓపవనతనయా! ఓహనుమా! నిన్ను స్మరింతును. ఓ ప్రభూ! నాకు బలము, బుద్ధి, విద్యలను ప్రసాదించి నాలోని పంచక్లేశములను, షడ్వికారములను హరింపుము.

శ్రీ హనుమాన్ చాలీసా

1. జయ హనుమాన జ్ఞాన గుణ సాగర
జయ కపీశ తిహు లోక వుజాగర.

2. రామదూత అతులిత బలధామా
అంజనిపుత్ర పవనసుత నామా.

3. మహావీర విక్రమ బజరంగీ
కుమతి నివార సుమతికే సంగీ.

4. కంచన వరణ విరాజ సువేశా
కానన కుండల కుంచిత కేశా.

5. హాథ వజ్ర అరు ధ్వజా విరాజై
కాంధే మూంజ జనేవూ సాజై

6. శంకర సువన కేసరీ నందన
తేజ ప్రతాప మహాజగ వందన.

7. విద్యావాన్ గుణీ అతి చాతుర
రామకాజ కరివే కో ఆతుర.

తాత్పర్యము

1. అనంతములయిన జ్ఞాన గుణముల యందు పరిపూర్ణుడైన ఓ హనుమంతా! నీకు జయము. ముల్లోకములను ప్రకాశించెడి ఓ కపి శ్రేష్ఠుడా! నీకు జయము జయము.

2. శ్రీరామ చంద్రుని రాయబారీ! సాటిలేని బలము గలవాడా! అంజనీదేవి కుమారుడా! పవన సుతుడను నామము కలవాడా!

3. మహావీరుడా! వజ్రము వంటి దృఢమయిన దేహము కలిగిన పరాక్రమవంతుడా! దుర్బుద్ధిని తొలగించువాడా! మంచిబుద్ధి గలవారికి సహాయపడువాడా!

4. బంగారు వన్నెతో, మంచి వేషముతో ప్రకాశించు వాడా! చెవులకు కుండలములు అలంకారములుగా గలిగి ఉంగరములు తిరిగిన తల వెంట్రుకలు కలిగినవాడా!

5. చేతిలో వజ్రమను ఆయుధమును మరియు జండాను ధరించి విరాజిల్లువాడా! భుజమందు ముంజ గడ్డితో చేయబడిన యజ్ఞోపవీతముతో శోభిల్లువాడా!

6. పరమేశ్వరుని పుత్రుడా! కేసరి కుమారుడా! తేజస్సు, ప్రతాపములతో జగత్తంతటిచే పూజింపబడువాడా!

7. విద్యాంసుడా! గుణవంతుడా! అతి చతురుడా! శ్రీరామ కార్యనిర్వహణలో ఎంతో ఆత్రము, ఆతురత కలవాడా!

8. ప్రభుచరిత్ర సునివే కో రసియా
రామ లఖన సీతా మన బసియా.

9. సూక్ష్మ రూప ధరి సియహి దిఖావా
వికట రూప ధరి లంక జరావా

10. భీమ రూప ధరి అసుర సంహారే
రామచంద్ర కే కాజ సంవారే.

11. లాయ సజీవన లఖన జియాయే
శ్రీ రఘువీర హరషి వురలాయే.

12. రఘుపతి కిన్హీ బహుత బడాయీ
కహా భరత సమ తుమ ప్రియ భాయీ.

13. సహస వదన తుమ్హరో యశ గావై
అస కహి శ్రీపతి కంఠ లగావై.

14. సనకాదిక బ్రహ్మాది మునీశా
నారద శారద సహిత అహీశా.

8. ప్రభువగు శ్రీరాముని చరిత్ర వినుటయందు ఆసక్తి కలవాడా! సీతారామ లక్ష్మణులను హృదయము నందు ధరించువాడా!

9. సూక్ష్మ రూపమును ధరించి సీతాదేవికి కనిపించితివి. పిదప భయంకర రూపమును ధరించి లంకాపురిని కాల్చి వేసితివి.

10. భయంకర వేషమును ధరించి లంకాపురి యందున్న రాక్షసులను చంపి శ్రీరామ చంద్రుని సకల కార్యములను చక్క జేసితివి.

11. సంజీవనీ మూలిక తెచ్చి లక్ష్మణుని బ్రతికించితివి. అందుకు శ్రీ రఘురాముడు సంతసించి నిన్ను తన హృదయమునకు హత్తుకొనెను.

12. శ్రీరామచంద్రమూర్తి నిన్ను గొప్పగా పొగడి, "సోదరా! నీవు నాకు భరతునితో సమానముగా ప్రియమైన వాడవు" అని పలికెను.

13. "నీ కీర్తిని భవిష్యత్తులో అందరూ వేనోళ్ళ గానం చేసి తరించెదరు గాక!" అని పలికి శ్రీరాముడు నిన్ను కౌగిలించుకొనెను.

14. సనకాది ఋషులు, మునీశ్వరులు, బ్రహ్మాది దేవతలు, నారదుడు, సరస్వతీ దేవి మరియు ఆది శేషుడు.

15. యమ కుబేర దిగపాల జహాఀతే
కవి కోవిద కహి సకై కహాఀతే.

16. తుమ వుపకార సుగ్రీవ హి కీన్హా
రామ మిలాయ రాజపద దీన్హా.

17. తుమ్హరో మంత్ర విభీషణ్ మానా,
లంకేశ్వర భయే సబ జగ జానా.

18. యుగ సహస్ర యోజన పరభానూ
లీల్యోతాహి మధుర ఫల జానూ.

19. ప్రభు ముద్రికా మేలి ముఖ మాహీ
జలధి లాంఘి గయే అచరజ నాహీ

20. దుర్గమ కాజ జగత కే జేతే
సుగమ అనుగ్రహ తుమ్హరే తేతే

21. రామ దువారే తుమ రఖవారే
హోత న ఆజ్ఞా బిను పైసారే.

15. యముడు, కుబేరుడు, దిక్పాలకులు నీ మహిమను వర్ణింప జాలనప్పుడు భూలోకమున కవులు, పండితులకు ఎట్లు సాధ్యమగును?

16. నీవు సుగ్రీవునకు ఉపకారమొనర్చితివి. రామునితో ఆతనికి సఖ్యము గావింపజేసి రాజ్యపదవిని యిప్పించితివి.

17. నీ సలహాను పాటించి విభీషణుడు లంకకు రాజైన సంగతి లోకమంతటికీ తెలిసినదే.

18. రెండు వేల యోజనములు అనగా 16 వేల మైళ్ళ దూరమున నున్న సూర్యుని తీయని పండుగా భావించి దానిని మ్రింగితివి.

19. శ్రీరామ చంద్రుడిచ్చిన ఉంగరమును నోట నుంచుకుని (రామనామమును జపిస్తూ) సముద్రమును దాటితివి. ఇందులో ఆశ్చర్యము లేదు.

20. ప్రపంచమునందు కఠినమైన కార్యములు ఎన్నెన్ని ఉన్నాయో అవి అన్నియును నీ అనుగ్రహము వలన సరళములు కాగలవు.

21. శ్రీరాముని ద్వారపాలకుడవు నీవు. నీ ఆజ్ఞలేనిది లోపలికి వెళ్ళుటకు ఎవ్వరికీ వీలులేదు. (నీ అనుగ్రహము లేకుండా రాముని కృప ఎవరికీ దొరకదు.)

22. సబ సుఖ లహై తుమ్హారీ శరనా
తుమ రక్షక కాహు కో డరనా.

23. ఆపన తేజ సమ్హారో ఆపై
తీనో లోక హాంక తే కాంపై.

24. భూత పిశాచ నికట నహి ఆవై
మహావీర జబ నామ సునావై

25. నాసై రోగ హరై సబ పీరా
జపత నిరంతర హనుమత వీరా.

26. సంకట సే హనుమాన్ ఛుడావై
మన క్రమ వచన ధ్యాన జో లావై.

27. సబ పర రామ రాయ సిర తాజా
తినకే కాజ సకల తుమ సాజా.

28. ఔర మనోరథ జో కో-యి లావై
తాసు అమిత జీవన ఫల పావై

22. నిన్ను శరణు పొందిన వారికి సమస్త సుఖములు లభించును. నీవు రక్షకుడిగా ఉండగా ఎవరికిని భయపడవలసిన పని లేదు.

23. నీ యొక్క ప్రకాశమును, బల పరాక్రమములను సంభాళించుకొనుటకు నీవే సమర్థుడవు. నీ పెద్దకేకవిని ముల్లోకములు కంపించును.

24. ఓ మహావీరా! నీ నామ స్మరణ వింటే భూత ప్రేత పిశాచములు దగ్గరకు రావు.

25. నిరంతరము వీరహనుమంతుని జపించినచో సమస్తరోగములు నశించును. అన్ని పీడలు హరించుకుపోవును.

26. ఎవరైతే మనోవాక్కాయ కర్మలచే తనను ధ్యానింతురో, వారిని ఆంజనేయుడు సమస్త సంకటములనుండి విముక్తిచేయును.

27. శ్రీరామ చంద్రుడు తాపసులకు, అందరకు గొప్పవాడు. ప్రభువంటివాడు. ఆయన సకల కార్యములను ఓ ఆంజనేయా! నీవు చక్కగా నవరించుచుందువు.

28. ఎవరు ఏయే కోర్కెలతో శ్రీ హనుమంతుని సేవింతురో వారికి ఆ కోర్కెలు తీరి అనంతమైన జీవన ఫల ప్రాప్తి కలుగును.

29. చారో యుగ పరతాప తుమ్హారా
హై పరసిద్ధి జగత వుజియారా.

30. సాధు సంత కే తుమ రఖవారే
అసుర నికందన రామ దులారే.

31. అష్ట సిద్ధి నవ నిధి కే దాతా
అస వర దీన్హ జానకీ మాతా.

32. రామ రసాయన తుమ్హరే పాసా
సదా రహో రఘుపతి కే దాసా.

33. తుమ్హరే భజన రామకో భావై
జన్మ జన్మకే దుఃఖ బిసరావై.

34. అంతకాల రఘుపతి పుర జాయీ
జహా జన్మ హరిభక్త కహాయీ.

35. ఔర దేవతా చిత్త న ధరయీ
హనుమత సేయి సర్వ సుఖ కరయీ.

29. ఓ హనుమా! నీ యొక్క ప్రతాపము నాలుగు యుగములలోను ప్రసిద్ధమైనది. జగత్తంతయు నీ కీర్తి కాంతులతో ప్రకాశమానమై యున్నది.

30. సాధన చేసేవారికి, చక్కగా తపస్సు చేసేవారికి నీవు రక్షకుడవు. దుర్మార్గులను నాశనము చేయువాడవు మరియు శ్రీరామునికి అత్యంత ప్రియమైన వాడవు.

31. అష్టసిద్ధులను, నవ నిధులను ప్రసాదింప గలుగు నటుల జానకీ మాత నీకు వరమొసగెను.

32. రామరసాయనము నీవద్ద గలదు. నీవు ఎల్లప్పుడు శ్రీరామ చంద్రుని సేవకుడవై యుందువు.

33. నీయొక్క భజన వలన రామానుగ్రహము పొంది, జన్మ జన్మాంతరముల దుఃఖములనుండి విముక్తి పొందెదరు.

34. (నిన్ను భజించినవారు) మరణించిన పిదప వైకుంఠమునకు పోవుదురు. మరల జన్మించినచో వారు హరిభక్తులుగా ప్రసిద్ధి చెందుదురు.

35. ఇతరు దేవతలకు తన హృదయము నందు స్థానమీయక శ్రీ హనుమంతునే ధ్యానించు వారికి (ఆంజనేయుడు) సమస్త సుఖములను ఒసంగును.

36. సంకట కటై మిటై సబ పీరా
జో సుమిరై హనుమత బలవీరా.

37. జై జై జై హనుమాన్ గొసాయీ
కృపా కరో గురు దేవకీ నాయీ.
(3 సార్లు)

38. యహ శతవార పాఠ కర జోయీ
ఛూటహి బంది మహాసుఖ హోయీ.

39. జో యహ పఢై హనుమాన్ చాలీసా
హోయ సిద్ధి సాఖీ గౌరీశా.

40. తులసీదాస సదా హరి చేరా
కీజై నాథ హృదయ మహా డేరా

దోహా : 'పవన తనయ సంకట హరణ
మంగళ మూరతి రూప్
రామ లఖన సీతా సహిత
హృదయ బసహు సురభూప్''

36. మహాబలుడగు ఆంజనేయుని ఎవరైతే స్మరింతురో వారి సంకటము లన్నియు తొలగి పీడలన్నియు నశించును.

37. జితేంద్రియుడవైన ఓ ఆంజనేయ! నీకు జయము జయము జయము, గురుదేవుని వలె (నాయందు) దయ జూపుము.

38. ఎవరైతే (ఈచాలీసాను) నూరుమార్లు పఠనము చేయుదురో వారికి అన్ని బంధనములు వీడి పరమానంద ప్రాప్తి కలుగును.

39. ఎవరైతే యీ హనుమాన్ చాలీసాను పఠింతురో వారికి పార్వతీ పరమేశ్వరుల సాక్షిగా సిద్ధికలుగును.

40. ఓ నాథా (ఆంజనేయా!) శ్రీ తులసీదాసు ఎల్లప్పుడు హరి సేవకుడే. కావున నా హృదయమందు నివసింపుము.

దోహా : సమస్త సంకటములను హరింప జేసెడి వాడవు, మంగళ స్వరూపుడవు, సమస్త దేవతలకు నాథుడవు అయిన ఓ ఆంజనేయా! సీతారామ లక్ష్మణ సహితుడవై నా హృదయమున వసింపుము.

ఓం శ్రీసీతా రామ లక్ష్మణ సహిత సువర్చలాంజనేయాయ నమః !
నైవేద్యం సమర్పయామి !
ఆత్మ నివేదనం సమర్పయామి !
ఆనంద కర్పూర నీరాజనం సమర్పయామి !
పుష్పాంజలి సమర్పయామి !

పారాయణ అనంతర క్షమార్పణ పూర్వక సమర్పణము

★ యాని కానిచ పాపాని జన్మాంతర కృతానిచ !
తాని తాని ప్రణశ్యంతి ప్రదక్షిణ పదే పదే !!

★ పాపోహం పాపకర్మాహం పాపాత్మా పాప సంభవః !
త్రాహిమాం కృపయా దేవ శరణాగత వత్సల !!

★ అన్యధా శరణం నాస్తి త్వమేవ శరణం మమ !
తస్మాత్కారుణ్య భావేన రక్ష రక్ష మహేశ్వర !!

★ మంత్రహీనం క్రియాహీనం భక్తి హీనం జనార్ధన !
యత్పూజితం మయా దేవ పరిపూర్ణం తదస్తుతే !!

★ యదక్షర పదభ్రష్టం మాత్రాహీనంతు యద్భవేత్ !
తత్సర్వం క్షమ్యతాం దేవ నారాయణ నమోస్తుతే !!

★ ఆవాహనం న జానామి న జానామి విసర్జనం !
పూజా విధిం న జానామి క్షమస్వ హనుమత్ప్రభో !!

★ గోప్తృడా మపి గోప్తాత్వం గృహాణా మత్కృతం జపం !
సిద్ధిం కురుష్వ మే దేవ త్వామహం శరణం గతః !!

★ కాయేన వాచా మనసేంద్రి యైర్వా బుధ్యాత్మనావా ప్రకృతే స్వభావాత్ !
కరోమియద్యత్ సకలం పరస్మై నారాయణాయేతి సమర్పయామి !
సదాశివాయేతి సమర్పయామి !!

పరాశర సంహిత

ఆంజనేయః పూజితశ్చేత్ పూజితాస్సర్వ దేవతాః!
హనుమన్మహిమా శక్యో బ్రహ్మణాపిన వర్ణితుమ్!!

భావము : ఆంజనేయ స్వామిని పూజిస్తే సమస్త దేవతలను పూజించినట్లే! బ్రహ్మదేవుడు కూడ వర్ణింపజాలని మహిమ హనుమన్మహిమ.

దండమొక్కటి	నీకు	దాశరథీ దాస
రెండు దండములు	నీకు	రౌద్ర రూప
మూడు దండములు	నీకు	మూర్తి త్రయాత్మక
నాలుగు దండములు	నీకు	అభయదాత
అయిదు దండములు	నీకు	అమరగాత్ర
పదియు దండములు	నీకు	పవన తనయ
వంద దండములు	నీకు	వజ్రకాయ
వేయి దండములు	నీకు	వేద వేద్యా
లక్ష దండములు	నీకు	లక్ష్మణ ప్రాణదాత
కోటి దండములు	నీకు	కోటి సింహైక సత్వ
శతకోటి దండములు	నీకు	శ్రీ శాంతాంజనేయ

జై మారుతీ ! జై జై మారుతీ !
స్వామి రక్ష ! శ్రీరామ రక్ష !
శ్రీరామ రక్ష ! సర్వ జగద్రక్ష !!


విశ్వశాంతి తద్వారా-ఆత్మశాంతి

ఓం ధియః శాంతిః	–	బుద్ధులు శాంతమగు గాక!
ఓం అంతరిక్షః శాంతిః	–	అంతరిక్షము శాంతి కూర్చుగాక!
ఓం పృథ్వీ శాంతిః	–	భూమి శాంతి కూర్చుగాక!
ఓం ఆపః శాంతిః	–	నీళ్ళు శాంతి కూర్చుగాక!
ఓం ఔషధయః శాంతిః	–	ఔషధులు శాంతి కూర్చుగాక!
ఓం వనస్పతయః శాంతిః	–	వనస్పతులు శాంతి కూర్చుగాక!
ఓం విశ్వేదేవాః శాంతిః	–	విశ్వదేవులు శాంతి కూర్చుగాక!
ఓం బ్రహ్మ శాంతిః	–	బ్రహ్మ శాంతి కూర్చుగాక!
ఓం సర్వం శాంతిః	–	సర్వము శాంతి కూర్చుగాక!
శాంతి రేవ శాంతిః	–	శాంతియే శాంతి!
సామా శాంతిరేధి	–	ఆ శాంతి నాకు వర్ధిల్లుగాక!

ఓం శాంతిః శాంతిః శాంతిః

తండ్రీ ! శ్రీరామ చంద్ర ప్రభూ! సర్వకాల సర్వ అవస్థలందును
మమ్మల్నందర్నీ కాపాడుకునే పూచీ నీదే తండ్రీ !
ఈశ్వరాంశ సంభూతుడైన గురుదేవా ! మారుతీ! నీవే మాకు రక్ష!
రక్షమాం ! రక్షమాం ! పాహిమాం ! పాహిమాం !
శరణు ! శరణు ! శరణు !
దాసోహం ! తవదాసోహం ! (3 సార్లు)

స్మృత్యంజలి



జననం
6-4-1922
శ్రీరామనవమి

పరమపదప్రాప్తి
7-6-2003
జ్యేష్ఠ శుక్ల అష్టమి

రామాయణ రహస్యజ్ఞం రమ్యవాక్య విశారదం
అనంతగుణ సంఘాతం అప్పలార్య మహంభజే

మహామహోపాధ్యాయ, ప్రవచన శిరోమణి,
ఉభయ వేదాంత ప్రవర్తక

శ్రీమాన్ శ్రీ భాష్యం అప్పలాచార్య

దివ్య సన్నిధికి స్మృత్యంజలి

ఇట్లు
దాసుడు
కొమ్మూరు ఉమాప్రసాద్ భాగవతార్